జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 31 జనవరి 2026 పేజీలు : 14




2 లో..



## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు
# అనువైన కేంద్రాన్ని చూడాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జనవరి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు గాను అనువైన కేంద్రాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూ సి గోదామును మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై పరిశీలించారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఒకే చోట చేపట్టే విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండాలని, ప్రతి మున్సిపాలిటీకి ఒక కౌంటింగ్ హాల్ తో పాటు, స్ట్రాంగ్ రూమ్,

...మిగతా 2లో



2 లో..

## నామినేషన్ల కేంద్రంలో ఎన్నికల పరిశీలకుల తనిఖీ



మున్సిపాలిటీ 2వ పురపాలక సాధారణ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు పి. గౌతమి శుక్రవారం తనిఖీ చేశారు. పరిశీలనలో ఆమె వార్డుల వారిగా నామినేషన్ల వివరాలు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం ప్రారంభం

వార్త 2లో

## పేదలను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

ఉపాధిహామీ చట్టంపై
బీజేపీ మొండి వైఖరి
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
మహేష్ కుమార్ గౌడ్
భువనగిరి పార్లమెంటు సభ్యులు
కిరణ్ కుమార్ రెడ్డి

2



14 లో..

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల
## లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూ సి గోదామును మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై పరిశీలించారు.

# చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

### సి ఎం కప్ క్రీడలు ప్రారంభించిన సబ్ కలెక్టర్



**మిర్యాలగూడ, జనవరి 30,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో విద్యార్థుల ప్రతి పాటవాలను గుర్తించేందుకు ప్రభుత్వమే సీఎం కప్ పేరిట క్రీడలు నిర్వహిస్తుందని,ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంఈఓ ధర్మానాయక్, కొర్ర కృష్ణకాంత్, పి డి లు వెంకటరత్నం, శోభారాణి,సైదులు, మనోహరి, వినోద, కిరణ్ నరేష్, శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య, షాహిద్, అరుణ,శ్రీలేఖ, సావిత్రి, సతీష్,ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

సీలింగ్ రూమ్ తదితర సౌకర్యాలు ఉండాలని, ఆ విధంగా అధికారులు ఓట్ల లెక్కింపు కేంద్రాలను చూడాలని చెప్పారు. ఆర్జాల బావి ఎస్ డబ్ల్యు సి గోదాం తో పాటు, ఇంకా ఏవైనా అనువైన భవనాలలో ఓట్ల లెక్కింపుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపుకు అనువైన విధంగా హాల్స్, పోటీ చేసిన అభ్యర్థులు, ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరికీ సౌకర్యంగా ఉండేలా రవాణా సదుపాయం అన్నింటిని దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఎస్



బ్ల్యుసి రీజనల్ మేనేజర్ వీరమల్లు, మేనేజర్ మురళి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# నామినేషన్ల కేంద్రంలో ఎన్నికల పరిశీలకుల తనిఖీ



**భూదాన్‌పోచంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీ 2వ పురపాలక సాధారణ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు పి. గౌతమి శుక్రవారం తనిఖీ చేశారు. పరిశీలనలో ఆమె వార్డుల వారిగా నామినేషన్ల వివరాలు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్కు పరిశీలించారు. అదనంగా, కేంద్రం వెలుపల ఏర్పాటైన నామినేషన్ పత్రాలు, డాక్యుమెంట్లు కూడా పరిశీలించి, నామినేషన్ల ప్రక్రియ సక్రమంగా, పారదర్శకంగా జరుగుతుందో లేదో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఎంపీఓ మజీద్, సీఐ రాములు, ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి, కె. లైలా తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం ప్రారంభం

### 32వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

**నల్లగొండ జనవరి 30 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల పర్వము శుక్రవారంతో ముగిసింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ అభ్యర్థులు సాయంత్రం నుంచే ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 32వ డివిజన్ వెలిశాల కాలనీలో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ వెంకట్ రెడ్డి,





వంగాల అనిల్ రెడ్డి, సంతోష్, రఫీ, భాష, నాగమణి రెడ్డి, వంగాల సుమతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

### ఉపాధిహామీ చట్టంపై బీజేపీ మొండి వైఖరి

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

### భువనగిరి పార్లమెంటు సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి

### ప్రభుత్వ విప్ ఐలయ్య

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**

ఉపాధి హామీ చట్టం వల్ల పేదలకు ఉపాధి పని దొరకడంతో పేదవారు రెండు పూటల భోజనం చేసే పరిస్థితి వచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో ఉపాధి హామీ పేరు మార్చడానికి నిరసనగా పెద్ద ఎత్తున పేద ప్రజలతో నిరసన కార్యక్రమం చేయడంతో ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం చేసే కుట్రలు పడుతుందన్నారు. 2019 ,2020 సంవత్సరంలో ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత దేశంలో సంక్షేమ రాకపోవడానికి కారణం ఉపాధి హామీ పథకమే అన్నారు . ప్రజల కొనుగోలు శక్తి పెంచే ఇలాంటి పథకాల వల్ల పేదలు అభివృద్ధి చెందుతారన్నారు. మోడీ ప్రభుత్వం బిజెపి పాలనలో కార్పొరేట్లకు అనుకూలంగా వివరిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం



చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాల బేరాలు మూసి పని జలాలను తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు. గ్రామాల్లో ఉన్న పేదలు దిగువ స్థాయి రైతులు నష్టపోతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీర్ల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈరసారపు గిరి,మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ చిరుమర్తి రేణుక, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారునంది భాస్కర్, గాజుల వెంకటేష్, ఉట్కూరి సురేష్, మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేసిన ఎమ్మెల్సీ సత్యం



**నాంపల్లి, జనవరి,30(ప్రజా జ్యోతి):**

మండలంలోని దేవత్ పల్లి గ్రామానికి చెందిన ముదిగొండ కన్నయ్యకు శుక్రవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేశారు. గతంలో నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టిన శాసన మండలి సభ్యులు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి పాదయాత్ర బృందం చేరుకున్న సందర్భంగా కన్నయ్య కాలు లేక ఇబ్బంది పడడం చూసి ఎమ్మెల్సీ పాదయాత్రలో ట్రై సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.హామీలో భాగంగా జిల్లా అధికారులతో మాట్లాడి సైకిల్ అందజేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు.కన్నయ్య మాట్లాడుతూ తన ఆరోగ్య పరిస్థితి చూసి, నేను పడుతున్న బాధలు గ్రహించి, వంటికాలుతో ఇబ్బంది పడుతున్న నాకు బ్యాటరీ ట్రై సైకిల్ సహకారం అందించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.

# కొమ్మనబోయిన నరసింహ కు ఘన నివాళులు



**నార్కట్ పల్లి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని కొండపాక ని గూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన నరసింహ అనారోగ్యంతో మరణించిగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరి పోతులభరత్ గౌడ్, చెరువు గట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, గడుసు శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుగుడు నాగేష్ యాదవ్, జీడి మద్ల చలపతి రెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అంజిరెడ్డి, మాడుగుల యాదగిరి రావు, మారం కొండల్ రెడ్డి, దాసరి శివరాజ్, మేక రమేష్ రెడ్డి, మేక రవి, తిరుగుడు రవి, తిరుగుడు శివరాజ్ పాల్గొన్నారు.

## మురళి కుటుంబానికి లక్ష రూపాయలు అందచేత

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఎస్ఎస్సి బ్యాచ్ 1996.97 చెందిన తమ బాల్యమిత్రుడైన పూజారి మురళి అకాల మరణానికి తమ ప్రగడ సానుభూతిని చింతకింది వెంకటేష్ చిక్క శ్రావణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి అనుభూతులను గుర్తు చేసుకున్నారు. వారి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి పెద్ద మనసుతో ప్రతి ఒక్కరు స్పందించి తమ వంతు సహాయంగా అందించిన పూర్తి మొత్తం ఒక లక్ష రూపాయలను వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ద్వారపు శివశంకర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 12వ వార్డులో బీజేపీ గెలుపే లక్ష్యం

## కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన చిదెళ్ల అన్నపూర్ణ వెంకట సతీష్



**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. బీజేపీ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా చిదెళ్ల అన్నపూర్ణ వెంకట సతీష్ శుక్రవారం తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆమె నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 12వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వార్డులో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటి పరిష్కారమే తన అజెండా అని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పరిష్కరించే బాధ్యతాయుతమైన కౌన్సిలర్‌గా పని చేస్తానని హామీ ఇచ్చారు. వీధిదీపాల లేమి, తాగునీటి కొరత, డ్రైనేజీ వ్యవస్థ అవ్యవస్థ, సీసీ రోడ్ల అవసరం, పరిశుభ్రత లోపాలు వంటి సమస్యలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తానని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ వార్డును అభివృద్ధిలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి ఓటు వేయాలని కోరారు. భారీ మెజార్టీతో గెలిపించి 12వ వార్డులో బీజేపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో 12వ వార్డు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

# మున్సిపల్ బరిలో యెర్నేని కుసుమ

## 31వ వార్డు కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేసిన యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు

## మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల ఆశీస్సులతో విజయం సాధిస్తా

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలి

## ఎర్నేని కుసుమ బాబు



**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మునిసిపల్ ఎన్నికల్లో 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామ పాలనలో తనకున్న అనుభవం, ప్రజాసేవ నేపథ్యం ఆధారంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులు, మద్దతుతోనే తాను ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తనకు ప్రధాన బలమని ఆమె అన్నారు. 31వ వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, మద్దతుతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు. కాగా నామినేషన్ కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజలందరూ సమానత్వంతో మెలగాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, జనవరి 30 , ప్రజా జ్యోతి:**

గ్రామ ప్రజలందరూ సమానత్వంతో మెలగాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సివిల్స్ రైట్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించవద్దని, కులమతలకు అతీతంగా అందరూ ఒకటేనని భావనతో మెలగాలని కోరారు. ఎస్సై జి అజయ్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు గోపాలరావు, మల్సూర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా,కాసాని మాదవి గోపినాద్,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,గుండు విజయరామారావు, సోషల్ ఎల్ఫేర్ అధికారి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్, వివో, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మోసాలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ

## మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**



ఎన్నో మోసాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ ఓటర్లు ఎన్నికలలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ



పరిధిలోని నామినేషన్ల ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడుతూ దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ చీరలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని చెప్తున్నారు అన్నారు. ఉచిత బస్సు ఇస్తున్నామని చెప్పి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకుండా చేశారన్నారు. మహిళలకు 25 నెలల బాకీ ప్రభుత్వం ఉందన్నారు. రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో బీర్ల ఐలయ్య నడుస్తా ఉన్నాడన్నారు. యాదగిరిగుట్టలో ఉండే మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థిని బెదిరించాడన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి ఒక్క సర్పంచ్ని బెదిరించి నా దాఖలాలు ఉన్నాయన్నారు. అంత జరిగిన 45% బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచారాన్నారు. యాదగిరిగుట్ట ఆలేరు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి జాతిపిత కెసిఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ ఇన్చార్జి మల్లేష్, మాజీ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ జెడ్పిటిసి పరమేశ్వర్, మాజీ పిఎస్ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ అనసూయ, కూతడీ అంజన్ కుమార్, రచ్చ రామ నరసయ్య, కుందే సంపత్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు

# గాంధీ ఆశయ సాధన కోసం యువత పనిచేయాలి ... సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం,జనవరి 30 ,ప్రజా జ్యోతి:**

గాంధీ ఆశయ సాధన కోసం నేటి యువత పనిచేయాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ యువతను కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని గాంధీ పార్క్ నందు గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలలపై డాక్టర్ హరినాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు,దున్నా లింగయ్య,బాణాల సతీష్ కుమార్,కాసాని మాదవి గోపినాథ్,నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ, బెల్లంకొండ సత్యనారాయణ,యలక రామిరెడ్డి,గుండు విజయరామా రావు,దాసరి శ్రీనివాస్,పల్లపు నాగేశ్వరరావు, కాసాని శివకృష్ణ,కొండా వెంకన్న,షేక్ జలీల్,కత్తి విజయ్,మౌలాన, శ్రీరాముల శ్రీను,యలక సంజీవరెడ్డి,షేక్ జలాలుద్దీన్,మన్నెం వెంకటరెడ్డి, కన్నీబోయిన కిషోర్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆలేరులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతె తిరుపతి ,వెంకటమ్మ, గ్యార నరేష్, మోతే చంద్రశేఖర్, చరణ్ ,బాలకృష్ణ, సోనీ సునీత తోపాటు వందమంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాజ్యాధికారి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల హక్కులు బిసి వర్గాల ఆత్మగౌరవం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ముందుంటుందన్నారు. ఆలేరు మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ గా తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున పోటీ చేస్తున్న మోతే తిరుపతి వెంకటమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి జిల్లా టిఆర్పి ఇన్చార్జి నర్సింలు, చంద్రశేఖర్ ,సునీత, కృష్ణమూర్తి , బాలకృష్ణ, చరణ్ ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం

నాగార్జునసాగర్ జనవరి 30 ప్రజా జ్యోతి

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించు కొని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లోని మోడల్ హై స్కూల్ లో వివక్షకు ముగింపు గౌరవానికి భరోసా అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో బ స్తి దవాఖానా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు,కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం లాంటి ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు,ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్థామని తెలిపారు,ప్రారంభ దశలోనే ఈ లక్షణాలను గుర్తించినట్లయితే అంగవైకల్యముకు దారి తీయకుండా రక్షించవచ్చునని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో అధికారులు,ప్రజలు సహకరించా లని కోరారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శేషు,హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ,హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి,లింగయ్య, తిరుమలాచారి తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ మార్గంలో పయనించాలి

## - జాతిపితకు ఎమ్మెల్యే జై వీర్ ఘనంగా నివాళీ

**హాలియా,జనవరి30(ప్రజా జ్యోతి)**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి విచ్చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి బ్రిటిష్ బానిస సంకెళ్ల నుండి విముక్తి కల్పించాలని అన్నారు నేటి యువత గాంధీ మార్గంలో పయనించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,చిట్టిప్రోలు యాదగిరి, మిట్టపల్లి వాసులు,చీధళ్ళ లింగయ్య,తెలప్రోలు శేఖర్, కొందూరు శోభన్ బాబు,పాంపాటి శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్ మిట్టపల్లి శ్రీనివాస్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ పార్టీ

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
**రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి**



**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**

అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి విశేష స్పందన వచ్చిందన్నారు. భారీ జన సంద్రోహంతో ర్యాలీ సాగిందన్నారు. పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని ప్రజల సమస్యలను నేరుగా తీసుకొని పరిష్కరించ గలిగేదనీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. పట్టణంలో ప్రధాన సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామన్నారు. పట్టణంలో ప్రజా ప్రభుత్వం వచ్చాకే అండర్పాస్ నిర్మాణం జరిగిందన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం చేస్తామన్నారు. వృద్ధులకు వికలాంగులకు, మున్సిపల్ కార్యాలయం ప్రాంతాల్లో పెన్షన్ ఇచ్చేలాగా కృషి చేస్తామన్నారు. బహదూర్ పేట మళ్లీ గ్రామపంచాయతీగా చేస్తామన్నారు. పట్టణంలో నివసిస్తున్న ఆంధ్ర కుటుంబాలకు స్మశాన వాటిక నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, 12 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు

# 35ఏళ్ళ క్రితం నిర్మాణం జరిగిన ఇండ్లకు నోటీసులు


## నాడు ప్రభుత్వానికి అమ్మి..నేడు ప్రజలపై తిరుగుబాటు

**చింతపల్లి జనవరి 30(ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలోని వింత సంఘటన చోటుచేసుకుంది.గత 40 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి ఇళ్ల నిర్మాణం కోసం అమ్మనుకున్న భూమిహక్కుపై ఇప్పుడు తిరగబడటంపై ఆశ్చర్యం కలిగిస్తోంది.ఇక నసర్లపల్లి గ్రామస్తులు తెలిపిన వివరాల



ప్రకారం ఇదేగ్రామానికి చెందిన పూన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అనే వ్యక్తి తన పట్టాభూమిని 1986 సంవత్సరంలో నాటి టిడిపి ప్రభుత్వనికి సర్వే నంబర్ 8లో 7.ఎకరాల పైగా భూమి విక్రయించినట్లు గ్రామస్తులు తెలిపారు.ఇదే సర్వే నంబర్ లో ఇంకా 21 గుంటలు భూమి తనకు రావాలని గత సంవత్సరం క్రితం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో విష్ణువర్ధన్ రెడ్డి పిర్యాదు చేశారు.దీంతో చింతపల్లి రెవెన్యూ అధికారులు 14 కుటుంభాలకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే నాటి టీడీపీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు లేని బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇండ్ల స్థలాలు కేటాయించినట్లు గ్రామస్తులు తెలిపారు.ఆ స్థలంలో గ్రామస్తులు స్థిరపడి ఇండ్ల నిర్మాణం కూడా చేసుకున్నారు.కానీ ఉన్నట్లుండి కొంతమంది లబ్ధిదారులకు రెవెన్యూ శాఖ నుండి నోటీసులు రావడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు.బాధితులకు తెలవకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సర్వే ఎలా చేస్తారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.టీడీపీ హయాంలో ఇండ్ల స్థలాలు కేటాయించారు.తదనంతరం 1988 సంవత్సరంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఇండ్ల నిర్మాణం కోసం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేశారు.నాడు కొంతమంది ఇండ్ల నిర్మాణం చేసుకోగా ఇ 2007-





8 సంవత్సరాలలో ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం కింద మరికొందరికి ఇందిరమ్మ ఇల్ల పట్టాలు ఇచ్చారు.ఆ పట్టా పేపర్ల ద్వారానే ఇండ్ల నిర్మాణం చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటివరకు ఇదే సర్వే నంబర్ లో దాదాపు 200 ఇండ్లకుపైగా నిర్మాణం చేసుకున్నారు.ఇంతమందికి నోటీసులు రానిది ఒక 14 మందికి మాత్రమె రెవెన్యూ కార్యాలయం నుండి నోటీసులు రావడం ఎందని ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు.14 కుటుంబాలకు నోటీసులు రాగ ఇందులో 7 నుండి 12 కుటుంబాలు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలంలో ఇండ్ల నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు.మిగిలి ఇండ్ల స్థలాలకు సంబంధించిన లబ్ధిదారులు అర్ధకస్తోమత సరిగ్గా లేక బర్రెలు,గొర్రెల దొడ్లను ఏర్పాటు చేసుకున్నామని బాధితులు అన్నారు.మేము ఎవరి భూములను అక్రమించుకోలేదని నాటి ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల్లోనే ఇండ్ల నిర్మాణం,గూడారాలు ఏర్పాటు చేసుకున్నామని స్తిరపడ్డట్లు తెలిపారు.రెవెన్యూ అధికారులు ఇచ్చిన నోటీసులు ఉపసంహతించుకొని గ్రామ ప్రజల సమక్షంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను కోరారు.

# ఆరోపణలతో కాదు, విచారణతోనే న్యాయం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య**

**మునగాల, జనవరి 30 (ప్రజా జ్యోతి)**

కోదాడ నియోజకవర్గానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతిపై వాస్తవాలు ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు జనవరి 24న "చలో కోదాడ" కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిర్వహించిన బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలకు, అలాగే జనవరి 28న మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమాధానం చెప్పలేకపోతున్నదని బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య విమర్శించారు.శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కర్ల రాజేష్ మృతికి సంబంధించి మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయ లాభం పొందేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ విషయంలో వాస్తవాలను దాటవేసి దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన విషయం వాస్తవమని తెలిపారు. సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, రైతుబంధు వంటి పథకాల ద్వారా పార్టీ భేదం లేకుండా సహాయం అందించామని పేర్కొన్నారు. మల్లయ్య యాదవ్ నాయకత్వంలో గత ప్రభుత్వ కాలంలో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు అందేలా కృషి జరిగిందని అన్నారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అలాగే, రాజేష్ మృతి విషయంలో పూర్తి నిజాలు వెలుగులోకి రావాలంటే పారదర్శకమైన విచారణ అవసరమని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, దోషులను చట్ట ప్రకారం శిక్షించాలని కోరారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మౌనం వీడి ప్రజల ముందు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, ఉపాధ్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి, మాజీ జెడ్పీటిసి కోలా ఉపేందర్, మునగాల పట్టణ అధ్యక్షులు ఉడుం కృష్ణ, పార్టీ నాయకులు ఎల్. నాగబాబు, గడ్డం లింగయ్య, కాపర్తి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు మున్సిపాలిటీ లోని 3, 4 వ వార్డులలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని 3, వార్డుకు సిపిఎం అభ్యర్థిగా మోరీగాడి రమేష్ 4, వ వార్డుకు అభ్యర్థిగా మొరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ లు నామినేషన్ దాఖలు చేశారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ గత పాలకవర్గం నుండి అనేక సమస్యలు పేరుకుపోయి ప్రజా సమస్యల పరిష్కారం గాక ప్రజల అనేక అవస్థలు పడ్డారని రానున్న పాలకవర్గంలోనూ ప్రజా సమస్యలు నిరంతరం ఎజెండాగా ఉండి అవి పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాలు లో ముందుండే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు, ఎన్నికలంటే కేవలం కులం మతం మద్యం ధనం అనే ఎజెండాగా చర్చకు రాకుండా ప్రజా సమస్యలు వాటి పరిష్కార మార్గాలు ఎన్నికల ఎజెండాగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. పాలకవర్గంలో ప్రశ్నించే స్వభావం లేని వారు ప్రజా సమస్యలపై అవగాహన లేని వారు ఉండటం వల్ల సమస్యలు పరిష్కారం కావు అని మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేవని ప్రజా సమస్యలపై అవగాహనతో నిరంతరం వాటికి కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రజా సమస్యల పరిష్కారమవుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎం ఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మొరిగాడి అజయ్ ,వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్, చేన్న రాజేష్ ,కాసుల నరేష్, మోరిగాడి అశోక్, అంజయ్య మొరిగాడి స్వరూప, అనిత మోరిగాడి రాజు, పృధ్వి, ఐలి అంజమ్మ ఎండి మతిన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# పులిందర్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయం



**మునగాల, జనవరి 30 (ప్రజా జ్యోతి):**

కామ్రేడ్ జూలకంటి పులిందర్ రెడ్డి గారి 12వ వర్ధంతి సందర్భంగా నర్సింహుల గూడెం గ్రామంలో స్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పులిందర్ రెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా ఉద్యమాల్లో పోషించిన పాత్ర, త్యాగాలు, ప్రజల పట్ల ఆయన నిబద్ధతను వక్తలు గుర్తు చేశారు. పులిందర్ రెడ్డి గారి సేవలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్య దర్శులు కొండారెడ్డి, వెంకట్ రెడ్డి, సీతారాములు, నర్సయ్య, రవి, కాశీం అలీ, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మున్సిపల్ నామినేషన్ల గడువు

## కోదాడలో పోటెత్తిన అభ్యర్థులు



**కోదాడ టౌన్, జనవరి 30 ( ప్రజా జ్యోతి):**

కోదాడ?మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం అభ్యర్థులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వివిధ పార్టీల అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి భారీ ర్యాలీలుగా తరలివచ్చి నామినేషన్లు సమర్పించారు. గడువు ముగిసే సమయానికి నామపత్రాలు సమర్పించేందుకు అభ్యర్థులు పోటీ పడటంతో కార్యాలయ ఆవరణలో కోలాహలం నెలకొన్నది. ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేయగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

# లిఫ్ట్ పైపు లైన్ తో రైతుల పంట నష్టం ఆపాలి

## బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సతీష్



**పాలకవీడు, జనవరి 30(ప్రజా జ్యోతి):**

రైతుల పంట పొలాలను పైపులైన్ పేరుతో ధ్వంసం చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు.శుక్రవారం రోజు పాలకీడు మండలం కోమటికుంట గ్రామంలోని, రైతుల పొలాలను ధ్వంసం చేస్తూ, గుండెబోయిన గూడెం లిఫ్ట్ పనులలో పైపులైన్లు వేయడం కోసం, రైతులు రెండు నెలల క్రితం వేసిన నాట్లను జెసిపి తోటి ధ్వంసం చేస్తూ, పంట పొలాల్లో విధ్వాంసాన్ని సృష్టించడం సరికాదని మండిపడ్డారు.చెరువు తండా, కొత్త తండా, కోమటికుంట గ్రామ రైతులు ఈ పైపులైన్ తోటి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఒక్క నెల రోజులు అయితే ఆ పంట పొలాలను కోతలు కోసుకుంటారు,దాని తర్వాత ఈ పైప్ లైన్ పనులను ప్రారంభిస్తే ఎవరికి ఎటువంటి నష్టం ఉండదని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే కాంట్రాక్టర్లతో మాట్లాడి ఈ ఒక్క నెల రోజులు ఆ పైపులైన్ పనులను ఆపాలని రైతుల తరఫున విజ్ఞప్తి చేశారు. పైప్లైన్ పనులను ఆపకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పంట పొలాలలోనే ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు హనుమనయక్, శ్రీకాంత్. వీరయ్య .అంజి. ముక్త. గంగమ్మ. బాల సైదులు తదితరులు పాల్గొన్నారు

## పసునూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

**నాగారం,జనవరి 30 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పసునూర్‌లో 2012--13 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి, ప్రముఖ మైనింగ్ ఇంజనీర్ జటంగి అనిల్ కుమార్ పదవ తరగతి విద్యార్థులకు సుమారు 5,000 విలువైన స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. విద్యార్థులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎర్ర హరి కిషన్ , ఉపాధ్యాయులు శివకుమార్, వీరస్వామి, శ్రీరాములు, శోభారాణి, శ్రీదేవి తదితరులు పాల్గొని జటంగి అనిల్ కుమార్ ను అభినందించారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సహాయాలు అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.



## 4వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం: దాసరి లింగస్వామి

**చౌటుప్పల్,జనవరి 30 ( ప్రజా జ్యోతి )**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 4వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని జనసేన పార్టీ 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దాసరి లింగస్వామి తెలిపారు. శుక్రవారం 4వ వార్డు జనసేన పార్టీ అభ్యర్థిగా దాసరి లింగస్వామి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, పారిశుధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులను ప్రాధాన్యంగా తీసుకొని దశలవారీగా పరిష్కరిస్తానన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని ప్రతి అంశంపై మున్సిపాలిటీ స్థాయిలో బలంగా పోరాడతానని చెప్పారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. నామినేషన్ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు



## మున్సిపల్ బరిలో కుందూరు వెంకటరెడ్డి

### 3వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**హాలియా,జనవరి30(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ 3 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి శుక్రవారం కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రధాన సెంటర్ నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ తో మున్సిపాలిటీకి బయలు దేరి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. నామినేషన్ కి ముందు స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించారు.



# ఓటరు మహాశాయుల ఆశీర్వాదం తో 31,వ వార్డు పురపోరు బరిలో ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్

## మీ బిడ్డగా మాట ఇస్తున్న వార్డు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా

## ఒక్కసారి అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా భారీ మెజారిటీ తో గెలిపించండి

**భువనగిరి,జనవరి 30**

(ప్రజాజ్యోతి)భువనగిరి,మున్సిపాలిటీ పరిధిలో ని 31వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న విద్యావంతురాలు ఫర్వీన్ ఉన్నిసా ఇస్తియాక్ అహ్మద్ ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,31వ



వార్డులో ఎవ్వరికి,ఎటువంటి ఆపద వచ్చిన ముందుండి వారికి అండగా నిలబడ్డాను.గడప గడప ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లో కృషి చేశాను.ఒక్కసారి ఓటరు మహాశయులు ఆలోచించి భారీ మెజారిటీ తో ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.నన్ను గెలిపిస్తే వార్డు లో అండర్ గ్రౌండ్,డ్రైనేజీ నిర్మాణం సీసీ రోడ్లు,నిర్మాణం మరియు నీళ్ల మోటార్లు బిగింపు,ప్రభుత్వం ద్వారా గడప గడప కు సంక్షేమ పథకాలు అందిస్తానని అన్నారు.అలాగే చదువుకున్న యువత కు ఆర్థికంగా సహాయం అందజేస్తానని అన్నారు. మహిళల కు స్వయం ఉపాధి హామీ రంగం లో స్థిర పడేటట్లు చేస్తానని తెలిపారు.అదే విధంగా నేను పీజీ వరకు చదువుకున్న విద్యావంతు రాలిని కావున వార్డు లో ఉన్న యువత పెద్ద మనుషులు అక్క చెల్లెల్లు అలోచించి ఒక్కసారి 31వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు.

# ఎమ్మెల్యే ఇంటి నుండే మున్సిపల్ బరిలో ముగ్గురు దిగారు....!

## హాట్ టాపిక్ గా ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల నామినేషన్ల దాఖలు

## రాజకీయ ఎత్తులకు..

## ఎమ్మెల్యే పైఎత్తులు

## సామాన్య కార్యకర్తకు న్యాయం చేసేందుకేనా..

**మిర్యాలగూడ, జనవరి 30,( ప్రజాజ్యోతి ):**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రాజకీయాల్లో మున్సిపల్ ఎన్నికలు



పెనుసంచలనం రేపుతున్నాయి... వినూత్న కార్యక్రమాలతో వార్తలలో నిలిచే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) మరోసారి చర్చనీయాంశంగా మారారు. జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కుటుంబం నుంచి ముగ్గురు ఒకేసారి వార్డు సభ్యులు గా పోటీచేసేందుకు నామినేషన్లు వేయటం ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. నామినేషన్ల ప్రక్రియలో చివరి రోజు అయిన శుక్రవారం 39వ వార్డు నుండి ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి, 40వ వార్డు నుండి ఎమ్మెల్యే పెద్ద కుమారుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డి, 28వ వార్డు నుంచి ఈశ్వర్ గణేష్ కుమార్ రెడ్డి లు సైతం కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్లు



వేశారు.?ఒకే కుటుంబం నుంచి ముగ్గురు మూడు వార్డులలో నామినేషన్ దాఖలు చేయడం పట్ల రాజకీయ వర్గాలలో చర్చకు దారితీసింది. కాగా కాంగ్రెస్ నుంచి ఆశావాహులు ఎక్కువ కావడం, వర్గ పోరు కొనసాగుతున్న నేపథ్యంలో కొందరు నాయకులు తమ తోపాటు, కుటుంబ సభ్యులతో, అనుచరులతో ఒకటి కంటే ఎక్కువ వార్డులలో నామినేషన్లు దాఖలు చేయడంతో దానిని కట్టడి చేసేందుకే ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులను రంగంలోకి దింపినట్లు



వినిపిస్తుంది. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకొని పనిచేసిన నిజమైన కార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం పార్టీ కోసం కృషిచేసిన సామాన్య కార్యకర్తలకు న్యాయం చేసేందుకు ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాల వినికిడి. నిత్యం వినూత్న కార్యక్రమాల తోటి వార్తల్లో ఉండే ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ రాజకీయ ఎత్తులలో వినూత్న శైలిని అవలంబిస్తూ మరోసారి వార్తల్లోకి ఎక్కారు.కాగా ఇప్పుడు ఇదే పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు

**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి):**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉప్ప గండ్ల శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శుక్రవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, గుళ్ళపల్లి సురేష్, పాలూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం

**నూతనకల్.జనవరి 30 (ప్రజా జ్యోతి):**

కుష్టు వ్యాధి రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాధి కలిగిన వ్యక్తులపై వివక్ష చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటే స్థానిక ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వ్యాధిని గుర్తించి నిర్ధారణ అయితే బహుళార్థక ఔషధ చికిత్స ద్వారా వ్యాధిని నయం చేయవచ్చని వివరించారు. ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ సి హెచ్ వో లావుడ్య చరణ్ నాయక్ ఉపాధ్యాయులు సూపర్వైజర్ చిన్ని వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు ఉన్నారు.



# మురికి కాలువలు తక్షణమే నిర్మాణం చేయాలి

**మునుగోడు,జనవరి,30,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిగల 6 వ వార్డ్ లో మురికి కాలువలు లేక పోవడంతో డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదికి వెళ్లి కంపు వాసన తోపాటు ఈగలు దోమలు వస్తున్నాయి వార్డ్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సమస్య ను పరిస్కరించి తక్షణమే మురికి కాలువల నిర్మాణం చేపటవాల్సిందిగా గ్రామ ప్రజలు కంచర్ల పద్మ ,దోమల పల్లి సరోజ, మునుగోటి కవిత, వేముల వాని, నివాసులు కలిసి గ్రామపంచాయతీ అధికారి శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందచేయడం జరిగింది



# మోతె మండలంలో కళాజాత ప్రదర్శన.....

## నాబార్డ్ సౌజన్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అవగాహన కార్యక్రమం.....

**మోతె జనవరి 30(ప్రజా జ్యోతి):**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు మోతె శాఖ ఆధ్వర్యంలో నాబర్డ్ సౌజన్యంతో బుర్కాచర్ల,రావి పహాడ్, గ్రామాలలో కళాజాత ప్రదర్శన మ్యాజిక్ షో ఖమ్మం రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిధిలోని బుర్కాచర్ల, రావిపహాడ్, గ్రామస్తుల మధ్య విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత,సాంకేతిక అక్షరాస్యతపై, ప్రజలకు అవగాహన



కల్పించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకం(పిఎం జెజెబివై) అటల్ పెన్షన్ యోజన ( ఏపీవై ) జనరల్ ఇన్సూరెన్స్, డిజిటల్ లావాదేవీలు, ట్యాంకు రుణాలు వివిధ ప్రభుత్వ స్కీములపై వివరించారు. అలాగే సైబర్ నేరాల గురించి ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ సురేందర్, కళాజాతి కళాకారులు రావిపహాడ్ బ్యాంకు మిత్ర సువాన్, సర్పంచ్ కోడి లింగయ్య షేక్ హైమద్, వార్డు నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి

**నార్కట్ పల్లి, జనవరి 30 ( ప్రజా జ్యోతి):**




మహాత్మా గాంధీవర్ధంతి పురస్కరించుకొని వాసవి క్లబ్, వాసవి వనితా క్లబ్, ఆధ్వర్యంలో గ్రంథాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీకి నివాళులు శుక్రవారం నివాళులు అర్పించారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ప్రతి ఒక్కరికి పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర గాంధీ వర్ధంతి పురస్కరించుకొని స్వచ్ఛభారత్ లో పాల్గొన్న వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, ఈ కార్యక్రమంలో సభ్యులు. క్లబ్ ప్రెసిడెంట్ మంచికంటి సంతోష్ అంజలి దుర్గా, కార్యదర్శి పసునూరి సంపత్ సుమ, కోశాధికారి గర్రె వెంకన్న , పల్లెర్ల నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అమర జీవి ఎడమ చంద్రారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి. సిపిఎం

మోతె జనవరి 30(ప్రజా జ్యోతి):

అమరజీవి ఎడమ చంద్రారెడ్డి 36వ వర్ధంతిని శుక్రవారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మోతే మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడమచంద్రారెడ్డి స్మారక స్తూపనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ మోతే మండలంలో సిపిఎం పార్టీ బలోపేతానికి ఎడమచంద్రారెడ్డి చేసిన కృషి మరువలేనిది అన్నారు. రైతాంగానికి మద్దతు ధర కావాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని, చేతివృత్తుదారులను ఆదుకోవాలని అనేక పోరాటాలు చేశారన్నారు. పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని మోతే మండల వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు ఎడమ చంద్రారెడ్డి నిర్వహించారని అన్నారు. మోతేలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజలను సమీకరించి అనేక భూమి, కూలి పోరాటాలు నిర్మించాడని అన్నారు. గ్రామంలో భూస్వాములు చేస్తున్న దోపిడీ, అణిచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఎడమ చంద్రారెడ్డిని కసాయి కాంగ్రెస్ గుండాలు అతి దారుణంగా నరికి చంపారని అన్నారు. ఆయన మరణించి 36 సంవత్సరాలు అవుతున్న నేటికీ ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఘన చరిత్ర కలిగిన చంద్రారెడ్డిని నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు చర్లపల్లి మల్లయ్య ఆవిష్కరించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, జంపాల స్వరాజ్యం, మేకల ఉపేందర్, నాయకులు ఎడమ పద్మ, అండం వెంకటమ్మ,మేకల పుష్ప, దోసపాటి చిన్న శ్రీను,గురజాల వెంకటమ్మ,, నకిరేకంటి పుల్లారావు,గురజాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన ఏడవ వార్డు అభ్యర్థి మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు

**నాగార్జునసాగర్ జనవరి 30 ప్రజా జ్యోతి**

నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు శుక్రవారం భారీ జనసందోహం నడుమ అత్యంత వైభవంగా నామినేషన్ పత్రాలను సమర్పించారు, నామినేషన్ ప్రక్రియకు చివరి రోజు కావడంతో వార్డు వీధులన్నీ హస్తం శ్రేణులతో,జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తాయి,ఈ నామినేషన్ లో పార్టీ సీనియర్ నాయకులు జంగన్న,మూడవ వార్డు అభ్యర్థి రాజా ప్రసాద్,11వ వార్డు అభ్యర్థి పగడాల నాగరాజు ఉంగరల శ్రీను,మైనార్టీ



నాయకులు ముజీబ్ మత్స్యకారుల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని,కాంగ్రెస్ అభ్యర్థులందరి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కీలక నేతలు తమ అనుచర వర్గంతో తరలివచ్చి ర్యాలీకి భారీ ఊపును తీసుకొచ్చారు,స్థానిక మత్స్యకార నాయకులు ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు వృత్తిరీత్యా



సామాజికంగా తమకు అండగా ఉండే మైలపల్లి జానకి వెంకటేశ్వర్లును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు అభ్యర్థి వెంట మత్స్యకార సామాజిక వర్గం పెద్ద ఎత్తున కదలడం ప్రత్యర్థుల్లో చర్చనీయాంశంగా మారింది నామినేషన్ అనంతరం మైలపల్లి జానకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏడవ వార్డు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటాను, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ఇంటింటికీ తీసుకెళ్లి,ఈ వార్డును అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలబెడతాను. ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి కార్యకర్తకు,మత్స్యకార సోదరులకు నా కృతజ్ఞతలు.అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో స్థానికులు మత్స్యకారుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కుష్టు నివారణే లక్ష్యంగా 'స్పర్శ' అవగాహన.. డాక్టర్ వి నరేష్

**గరిడేపల్లి,జనవరి 30,(ప్రజా జ్యోతి):**



గాంధీజీ వర్ధంతిని పురస్కరించు కొని జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి నరేష్ తెలిపారు.శుక్ర వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో 'వివక్షను అంతం చేయడం -- గౌరవాన్ని కాపాడటం' అనే నినాదంతో స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో కుష్టు వ్యాధి నివారణ,సామా జిక సమానత్వంపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే చర్మం,చెవులు,వీపు,ఎదపై నొప్పిలేని బొడిపెలు,అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, చేతులు కాళ్లలో తిమ్మిర్లు,చేతి వేళ్లు కాలి వేళ్లు వంకర్లు తిరగడం వంటి లక్షణాలు కుష్టు వ్యాధికి సంకేతాలుగా ఉంటాయని వైద్యులు తెలిపారు.ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆశా కార్యకర్తలు లేదా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని, సమయానికి గుర్తిస్తే ఏండిటి చికిత్స ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని వారు సూచించారు.ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వ యంతో విజయవంతం చేయాలని ఆరోగ్య సిబ్బంది కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్,ఉప సర్పంచ్ ఎం.సంజీవ,సిహెచ్ టి. నరసింహ,సూపర్వైజర్లు ఎన్. అంజయ్య గౌడ్,వెంకటరమణ, సెక్రటరీ నాగేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది కవిత,అంజలి,ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోచంపల్లి మున్సిపాలిటీలో 84 నామినేషన్లు దాఖలు



**భూదాన్ పోచంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి)**

పోచంపల్లి మున్సిపాలిటీలో రెండో పురపాలక సాధారణ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ముగిసింది. మూడు రోజుల పాటు సాగిన నామినేషన్ దాఖలాల ప్రక్రియలో మొత్తం 84 నామినేషన్లు అందాయని మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి తెలిపారు.ు సంబంధించి పార్టీల వారీగా పరిశీలిస్తే, మొత్తం 61 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తలో 31 నామినేషన్లు దాఖలు చేయగా, బీజేపీ నుంచి 19, సీపీఎం నుంచి 2 నామినేషన్లు అందాయి. అదేవిధంగా ఒక స్వతంత్ర అభ్యర్థి కూడా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఎంపీఓ మజీద్, సీఐ రాములు, ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి, కె. లైలా తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎంపీటీసీ రాజీనామా.

**కరివిరాల ప్రజలకుఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటా.**

**రణబోతు రమాదేవి రామిరెడ్డి.**

**నడిగూడెం, జనవరి 30,ప్రజా జ్యోతి:**

మండల పరిధిలోని కరివిరాల గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీ,చెన్నకేశవ స్వామి దేవస్థాన చైర్మన్ రణబోతు రమాదేవి రామిరెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేశానని,పార్టీ తనకు తగిన గుర్తింపు ఇవ్వలేదని రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు తాను ప్రస్తుతం ఏ పార్టీలో చేరడం లేదని భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. తనకు ఇన్ని రోజులుగా మద్దతు ప్రకటించిన గ్రామ ప్రజలకు అభినందన తెలియజేశారు..



# ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం

**గరిడేపల్లి,జనవరి 30,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రమైన గరిడేపల్లిలో శుక్రవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించా రు.వేకువజాము నుంచి ఆలయం లో ప్రత్యేక పూజలు స్వామివారికి ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని మహిళా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలు మధ్య అర్చకులు వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. సాయంత్రం కళ్యాణ వెంకటేశ్వర స్వామిని పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సి రెడ్డి,మాజీ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్,ఆలయ అర్చకులు సుదర్శన శ్రీనివాస చార్యులు, సుదర్శన ఫణి ఆచార్యులు, సుదర్శన రాజన్ ఆచార్యులు, గ్రామ పురోహితులు కొంపెల్లి కృష్ణశాస్త్రి,గ్రామ పెద్దలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వరి సాగులో జీవామృతం వాడటం మెరుగు

## వరి పంటలో అధిక ఊరియా నత్రజని వాడటం వల్ల తెగుళ్లు వస్తాయి

## వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ

**మునుగోడు, జనవరి,30, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని రామకృష్ణాపురం గ్రామంలో బీసం నాగమ్మ మరియు ఈద వెంకన్నల వరి పొలాల సందర్శన చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ వరిలో వేరు కుళ్ళు మరియు కాండం కుళ్ళు తెగుళ్లను గమనించడం జరిగింది. యూరియా వంటి నత్రజని ఎరువులను అధికంగా వాడడం వలన పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరుగుతుంది. కలుపు మందులు కూడా మోతాదుకు మించి వాడడం వలన పంటలకు నష్టం కలుగుతుంది. అధికంగా మోతాదుకు మించి ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పలు సూచనలు తెలియజేశా ఈ కార్యక్రమంలో చెనగోని రవీందర్, రాణి, శ్రీను రైతులు పాల్గొనడం జరిగింది




# అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా : సూర్వి మంజుల- రెండవ వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖల్

చౌటుప్పల్, జనవరి 30 ( ప్రజా జ్యోతి ) రెండో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సూర్వి మంజుల నరసింహ గౌడ్ తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులతో కలిసి భారీ ర్యాలీ గా వెళ్లి రెండవ వార్డ్ అభ్యర్థిగా సుర్వి మంజుల చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా సూర్వి మంజుల మాట్లాడుతూ, రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్ డ్రైనేజి, పార్కులు వంటి సమస్యలను మొదట పరిష్కరించడం ఆమె ప్రాధాన్యత అని చెప్పారు.ప్రజలకు చేతి గుర్తుపై ఓటు వేస్తూ, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# ఉచిత కంటి వైద్య క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్**

**నూతనకల్.జనవరి 30 (ప్రజా జ్యోతి):**



ఉచిత కంటి వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుగులోత్ కృష్ణనాయక్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బక్క హేమ్ల తండాలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వరంగల్లోని మల్లికార్జున హాస్పిటల్ వారిచే ఉచిత క్యాంప్ నిర్వహిస్తున్నామని ఈ క్యాంపుకు గ్రామస్తులు హాజరై ఉచిత కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు కంటి సమస్యలు ఉన్నవారు తమతో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ను తీసుకురావాలని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిరుధాన్యాలు మహిళల ఆరోగ్యం,ఉపాధికి మార్గం

**మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎం.చైతన్య**

**గరిడేపల్లి,జనవరి 30(ప్రజా జ్యోతి):**




చిరుధాన్యాలు మహిళల ఆరోగ్యం,ఉపాధికి మార్గమని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎం.చైతన్య అన్నారు. శుక్రవారం జిల్లా గరిడేపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం,గడ్డిపల్లిలో నిర్వహించిన "చిరుధాన్యాలు -- వాటి విలువాధారిత ఉత్పత్తులు"పై రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిరుధాన్యాల వినియోగం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడు కోవడంతో పాటు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించ వచ్చని తెలిపారు.మహిళలు గ్రూపులుగా ఏర్పడి చిరుధాన్యాల తో విలువాధారిత ఉత్పత్తులు తయారు చేసుకుంటే వాటిని ఉపాధిగా మలుచుకోవచ్చని,దీని ద్వారా ఆరోగ్యం,ఆదాయం రెండూ లభిస్తాయని చెప్పారు.ఇందుకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కూడా అందుబా టులో ఉన్నాయని వివరించారు.గడ్డిపల్లి గ్రామ సర్పంచి ఎం.నాగలక్ష్మి శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీకే ఇంచార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి. నరేష్,గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి,శాస్త్రవేత్తలు గరిడేపల్లి,సూర్యాపేటకు చెందిన సుమారు 40 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు.

# చివరి రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం

**ఎన్నికల అబ్జర్వేర్ శ్రీనివాస్, మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి**

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని రెండవ










సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వరకు 51 మంది అభ్యర్థుల నుంచి 77 నామినేషన్లు స్వీకరించారు. బిజెపి పార్టీ నుండి 19, టిఆర్ఎస్ పార్టీ నుండి 26, కాంగ్రెస్ నుండి 23 సీపీఎం 2 బీఎస్పీ 1 ఇండిపెండెంట్ 4 ఇతర గుర్తింపు పొందిన పార్టీ 2 నామినేషన్ వెయ్యడంతో ఎన్నికల అబ్జర్వేర్ శ్రీనివాస్ , మున్సిపల్ ఎలక్షన్స్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వాటిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, ఆర్వోలు అసిస్టెంట్ ఆర్వోలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలుగా ఎదగాలి ..మండల విద్యాధికారి లక్ష్మి

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**



మానసిక చారిటక వికాసానికి క్రీడలు పడతాయని సీఎం కప్పుడు వినియోగించే జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు ఆలేరు మండల స్థాయి క్రీడోత్సవాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవతి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మూడు విభాగాల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసఫ్, పూలు నాగయ్య, కవిత ,రీటా, వసంత కుమారి, చంద్రకుమార్ ,సందీప్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం

**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి):**



కోదాడ స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ పట్టణ డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వి అమర్ కుమార్ హాజరయ్యి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది అని శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎండిటి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలపడం జరిగింది. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా, హదసరాణి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవగాహనతో ఉండాలని అన్నారు.తదుపరి ఆరోగ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా, చందా అప్పారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా, నందిగామ నిర్మలకుమారి,పారా మెడికల్ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ సునీల్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దొడ్డిగర్ల గీత నామినేషన్ దాఖల్

కోదాడ టౌన్, జనవరి 30 ( ప్రజా జ్యోతి):

కోదాడ మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో బాగంగా 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దొడ్డిగర్ల గీత సత్యప్రసాద్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేసినారు. సందర్భంగా గీతా మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సహాయ సహకారాలతో 11వ వార్డులో పోటీ చేస్తున్నారని తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైనానని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి వార్డులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వార్డు ప్రజల కష్టనష్టాలలో తోడున్నాను అందువలన ఈ వార్డుపై నాకు పూర్తిగా అవగాహన ఉన్నదని వార్డు ప్రజలు నాకు మాట ఇచ్చిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేశానని తెలిపారు. ప్రజలు నన్ను ఆదరిస్తే వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో కోదాడ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ 25 నుండి 30 వార్డులలో ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఆనంతు సైదయ్య, దేవపంగు చిన్న శంబయ్య, మంద వెంకటప్పయ్య, దాసరి జయ సూర్య, మద్దెల వెంకయ్య,గుజ్జ బాబు, బీముడు, హుస్సేన్, వేముల వీరబాబు గౌడ్, పరశురాం యాదవ్, కే వెంకటేశ్వర్లు, కోటి, రవి, కిషోర్, డి రవి, లాజర్, రత్తయ్య, దేవపంగు అబి పాల్గొన్నారు.



# హరిప్రసాద్ శర్మ ఆశీస్సులతో ఎన్నికల బరిలోకి

**నామినేషన్ కి ముందు విష్ణుభొట్ల శర్మ ఆశీర్వచనం**



**కోదాడ టౌన్, జనవరి 30 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన శుక్రవారం అభ్యర్థుల సందడి ఆధ్యాత్మిక సెంటిమెంట్‌తో ముడిపడింది. కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు, త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి శ్రీ విష్ణుభొట్ల హరిప్రసాద్ శర్మను పలువురు అభ్యర్థులు కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు ఆయన అభ్యర్థులు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన ఆశీర్వాదం పొందిన అనంతరం మున్సిపల్ కార్యాలయానికి బయలుదేరారు. ఈ సందర్భంగా శర్మ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ వేద ఆశీర్వచనం అందజేశారు.

# ఫిబ్రవరి 1న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 30(ప్రజాజ్యోతి)**



:ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 10,14,18 విభాగాలలో బాల బాలికలకు చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు గండూరి కృపాకర్,ఎల్.సతీష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 1న ఉదయం 10 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు షీల్డ్ అందించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు ఎల్.సతీష్ కుమార్ సెల్ నెంబర్ 9394753343లో సంప్రదించవచ్చని తెలిపారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**ఆలేరు జనవరి 30 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ 25 నెలల్లో ఆలేరు మున్సిపాలిటీకి చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ 12వ కౌన్సిలర్ అభ్యర్థి జట్ల నీరజ సిద్దులు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రచారంలో వారు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆగం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలేరు మున్సిపాలిటీ నీ ఆదుకున్న చరిత్ర స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఉందన్నారు. ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ముమ్మరంగా కొనసాగిన బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటింగ్




**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ తెలంగాణ బార్ కౌన్సిల్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా కోదాడ పోలింగ్ కేంద్రం నెం.69లో ముమ్మరంగా పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రం నెం.69 కు ఎన్నికల ప్రధాన రిటర్నింగ్ ఆఫీసర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సహాయ పోలింగ్ అధికారులు గా రామిశెట్టి రామకృష్ణ, సాధు శరత్ బాబు,యడ్లపల్లి వెంకటేశ్వరరావులను తెలంగాణ బార్ కౌన్సిల్ నియమించారు. ఈ ఎన్నికల కు ఎన్నికల పరిశీలకులు గా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, సహాయకులు గా షేక్ మోసిన్ అలీ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధాన పోలింగ్ అధికారి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు 115మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 23స్థానాల కోసం 203 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా కోదాడ కోర్టులో ఉన్న 117 మంది ఓటర్ల లో 115 మంది తమ ప్రాధాన్యత లు ఇస్తూ ఓటు వేశారన్నారు. పోలింగ్ కేంద్రం, ఇతర ఏర్పాట్లను బార్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరుపున న్యాయవాదులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బార్ కౌన్సిల్ అభ్యర్థి సాముల రాంరెడ్డి తన ఓటింగ్ సరళిని తెలుసుకునేందుకు వచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కోదూరు వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణ మూర్తి, మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జున రావు, పాలేటి నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి, ఎంవిఎస్ శాస్త్రి, రంజాన్ పాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, సంపేట సుధాకర్, వాసు, కెఎల్ఎన్ ప్రసాద్, షేక్ హుస్సేన్, సామా నవీన్, ఎస్వీ చలం, కె మురళి, షేక్ నయీమ్, ధనలక్ష్మి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**బిఆర్ఎస్ పార్టీ 7 వ వార్డు కౌన్సిలర్ బింగి లతా రవి**

ఆలేరు అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ ఏడవ వార్డు కౌన్సిలర్ బింగి లతా రవి ఓటర్లను కోరారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలి కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ఆలేరు గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి అయింది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి జరగలేదన్నారు. అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు ఇచ్చినప్పటికీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు తదితరు పాల్గొన్నారు.



# చివరి రోజు పోటెత్తిన నామినేషన్లు..

**- ఒక్కరోజే 95 నామినేషన్లు దాఖలు**

**- 12 వార్డులకు 135 నామినేషన్ లు**

**- ఏడవ వార్డుకు అత్యధికంగా 16 నామినేషన్లు దాఖలు**

**హాలియా,జనవరి30(ప్రజా జ్యోతి)**



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 135 నామినేషన్లు వచ్చాయి. బుధవారం 40 నామినేషన్లు దాఖలు కాగా చివరి రోజు గురువారం 95 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. ఇందులో ఒకటో వార్డుకు 12, రెండవ వార్డుకు 13, మూడో వార్డుకు 11, 4వ వార్డుకు 14, ఐదవ వార్డుకు 15,ఆరో వార్డుకు 11, ఏడో వార్డుకు 16, 8 వ వార్డుకు 09, 9 వ వార్డుకు 13, పదవ వార్డుకు 05, 11వ వార్డుకు 06, 12వ వార్డుకు 10 నామినేషన్లు చొప్పున దాఖలు అయ్యాయి.పార్టీల వారీగా కాంగ్రెస్ పార్టీ 61, బిఆర్ఎస్ 40 బిజెపి 11, ఇండిపెండెంట్లు19 బీఎస్పీ 04 నామినేషన్లు దాఖలు చేశారు.



# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 30(ప్రజాజ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో సైతం రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, జాతీయస్థాయిలో రాణించిన వారికి ఉన్నత విద్యను అభ్యసించడానికి, ఉపాధి రంగంలో క్రీడ రిజర్వేషన్ ఉంటుందని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.సురేష్ రాజ్, సెక్రటరీ బి.సురేందర్ రెడ్డి అన్నారు.ఆల్ ఇండియా 85వ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిడెడ్ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను శుక్రవారం ఆ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్



డాక్టర్ వి .వెంకటేశులుతో కలిసి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అన్నారు.గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు.యాజమాన్యం కళాశాల అభివృద్ధికి తోడ్పడుతుందని,విద్యార్థులు కళాశాల కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న..నిడమనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు



నిడమానూరు, జనవరి 30(ప్రజాజ్యోతి):జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నిడమనూర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు .

# దేవరకొండలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల పర్వం.



దేవరకొండ,జనవరి 30 (ప్రజా జ్యోతి ) దేవరకొండలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో ముగిసింది. మొత్తం 20 వార్డులకు గాను 138 మంది అభ్యర్థులు 254 నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో కాంగ్రెస్ – 105 బీఆర్ఎస్ – 64 బిజెపి –50 కమ్యూనిస్టు 4, ఇండిపెండెంట్లు 27, బిఎస్పి 2,ఎంఐఎం 1 ఇతరులు 1,అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినట్లు తెలిపారు..

## వివక్షకు ముగింపు -- గౌరవానికి భరోసా నినాదంతో స్పర్శ్ కుష్టు అవగాహన



**నాగారం జనవరి 30 ప్రజా జ్యోతి.**

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వివక్షకు ముగింపు గౌరవానికి భరోసా అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన ప్రతిజ్ఞ కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. యనగండుల నాగరాజు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు కనిపించడం, చేతులు కాళ్లలో తిమ్మిర్లు వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ఆశా కార్యకర్తలకు లేదా ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలా గుర్తించిన రోగులకు నిర్ధారణ అనంతరం ఎం డి టి చికిత్స విధానం ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ స్పర్శ్ కుష్టు అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13, 2026 వరకు కొనసాగుతుందని చెప్పారు.

# స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం



**కోదాడ రూరల్, జనవరి 30:( ప్రజాజ్యోతి)**

మాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్ట వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దొరకుంట సర్పంచ్ పాలకి సురేష్ అన్నారు.మండల పరిధిలోని ద్వారకుంట గ్రామపంచాయతీలో స్పర్శ్ కుష్ట వ్యాధి పై అవగాహన కార్యక్రమం హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీనా కుమారి పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది అని శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎండిటి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలపడం జరిగింది. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏసోబు, ముంద్ర సుబ్బారావు, అహ్మద్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

## 48 వార్డులకు గాను 507 నామినేషన్లు

**మిర్యాలగూడ, జనవరి 30,( ప్రజాజ్యోతి ):**

మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడలో శుక్రవారం నామినేషన్ల పర్వం ముగిసింది.









మొత్తం 48 వార్డులకు గాను 507 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. మూడు రోజులపాటు సాగిన నామినేషన్ల పక్రియ లో మొదటి రోజు కేవలం 4 నామినేషన్లు రాగా, రెండవ రోజు 176, మూడవ రోజు 327 మొత్తం 507 నామినేషన్లు వచ్చాయి. వీటిలో కాంగ్రెస్ తరుపున 213,బి ఆర్ ఎస్ నుండి 139, బిజెపి నుండి 56,సిపిఎం నుండి 11,ఆప్ నుండి 5,బి ఎస్ పి నుండి 5,టిడిపి నుండి 2,ఎ ఐ ఎమ్ ఐ ఎమ్ నుండి 1,రికగ్నయిజెడ్ పార్టీ నుండి 19, స్వతంత్రులుగా 56 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పర్వం ముగియడంతో ఇప్పటికే ఆయా ప్రధాన రాజకీయ పక్షాల నుండి డిక్లరేషన్ పొందిన అభ్యర్థులు ముమ్మరంగా వార్డుల్లో ప్రచారాన్ని చేపట్టారు.

# నందికొండలో ముగిసిన నామినేషన్ల పర్వం

## 12 వార్డులలో 95 నామినేషన్లు దాఖలు

## మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడి

**నాగార్జునసాగర్,జనవరి 30 ప్రజా జ్యోతి**



నందికొండ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొంది,మూడవ రోజైన శుక్రవారంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసేసరికి మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను 79 మంది అభ్యర్థులు మొత్తం 95 నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడించారు,ఎన్నికల బరిలో నిలిచేందుకు ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా తరలివచ్చారు, కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం బిఆర్ఎస్ నుంచి 39,కాంగ్రెస్ నుంచి 30,బిజెపి నుంచి 11,జనసేన 03,స్వతంత్రులు10,ఆప్ 01,సిపిఎం 01,మొత్తం 95 అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు,నందికొండ మున్సిపాలిటీకి రెండోసారి ఎన్నికలు జరుగుతుండటంతో అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది గత ఎన్నికల కంటే ఈసారి అత్యధికంగా నామినేషన్లు దాఖలైనట్లు తెలుస్తోంది ఉదయం నుంచే అభ్యర్థులు తమ అనుచరులు, కార్యకర్తలతో భారీ ర్యాలీలు నిర్వహిస్తూ, సందడిలతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్లు సమర్పించారు, నామినేషన్ల పరిశీలించడానికి ఎన్నికల పరిశీలకులు నందికొండ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు,నామినేషన్ల స్వీకరణ తీరును,రిజిస్టర్లను తనిఖీ చేసి, వివరాలను కమిషనర్ అశోక్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డి సి ఎం ను డీకొట్టి ద్విచక్ర వాహనం యువకుడు మృతి.




**నాగారం జనవరి 30 ప్రజా జ్యోతి.**

డి సి ఎం ను వెనుక నుండి డి కొని మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గుండు మల్లేష్ (26) మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీస్ లు తేలిన వివరాల ప్రకారం సూర్యాపేట జనగాం జాతీయ రహదారి పై హెచ్ పి పెట్రోల్ బంక్ ప్రక్కన జాతీయ రహదారి మరమ్మతుల కోసం తాత్కాలికంగా నిర్మించిన క్రషర్ థార్ ప్లాంట్ లో కూలీలను దింపడానికి వచ్చిన డి సి ఎం వాహనం ప్రధాన రహదారి పై కి వచ్చిఆపి ఉండగా చీకటి సమయం లో ద్విచక్ర వాహనం పై తన సొంత పనుల నిమిత్తం తిరుమలగిరి కి వెళ్లి తిరిగి వస్తున్న వ్యక్తి గమనించక పోవడం తో అదుపు తప్పి డి సి ఎం ను వెనుక వైపు బలంగా డి కొట్టడం తో తలకు తీవ్ర గాయాలు అయినాయి అని ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. క్షతగాత్రు న్నీ చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించినట్లు తెలిపారు. మృతుని తల్లి తండుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## బాగా చదవండి 2.2 కోట్లు గెలుచుకోండి




**నూతనకల్. జనవరి 30 (ప్రజా జ్యోతి):**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో బాగా చదవండి 2.2 కోట్లు గెలుచుకోండి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కడపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహిస్తున్నందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లికార్జున్ శ్రీరామ్ చిట్స్ ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఫలితాలు పాల్గొన్నారు

## భారీ ర్యాలీతో బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్

**నాగార్జునసాగర్ జనవరి 30,ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగుస్తుండడంతో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్,బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త గుజ్జ యుగేంధర్ రావు స్వయంగా పార్టీ శ్రేణుల తో పట్టణంలోని కార్యకర్తలు,నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు,అనంతరం నోముల భగత్ మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ అభ్యర్థులు పనిచేస్తారని తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్ను సుందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు,వివిధ వార్డుల అభ్యర్థులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా సంబంధిత శాఖల అధికారులతో సమావేశం**

**పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 11 తేదీ వరకు ఉంటాయి**

**జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**

**నల్గొండ జనవరి 30 (ప్రజా జ్యోతి)**



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా ఇంటర్మీడియట్ , సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల పై సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 11 వరకు ఉంటాయని,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలోని 143 జూనియర్ కళాశాలల నుండి మొత్తం 9,251 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, ఇందులో జనరల్ విభాగంలో 6,092 మంది, వొకేషనల్ విభాగంలో 3,159 మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం విద్యార్థుల్లో ఎంపిసి లో 3,850 మంది, బైపిసి లో 2,016 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణ కు నల్గొండ జిల్లాలో మొత్తం 86 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందులో 57 జనరల్ జూనియర్ కళాశాలలు మరియు 29 వొకేషనల్ జూనియర్ కళాశాలలు పరీక్షా కేంద్రాలుగా గుర్తించినట్లు వెల్లడించారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు.విద్యార్థులు పరీక్ష విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) సహకారంతో ప్రత్యేక బస్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించిన పత్రాలు, రికార్డులు సకాలంలో చేరవేయడానికి స్పీడ్ పోస్టు సేవలను వినియోగించాలని చెప్పారు.పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని, అదనంగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులు అనుకూల వాతావరణంలో పరీక్షలు రాయడానికి పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి దశ్రు ప్రిన్సిపల్స్ రాకేందు కుమార్, పాల్గొన్నారు.

# మౌనం వీడాలి.. లేదంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలి

**- ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ డిమాండ్**

**కర్ల రాజేష్ మరణం ముమ్మాటికి పోలీసులు హత్య**

**ఏ1 సురేష్ రెడ్డిని కాపాడడం కోసమే**

**ప్రతిపక్షాలు బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం శోచనీయం**

చింతలపాలెం జనవరి 30 (ప్రజా జ్యోతి) కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఉత్తమ్ దంపతులు మౌనం వీడాలని, లేదంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. చింతలపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణమని, అక్రమ నిర్బంధం, చిత్రహింసల వల్లే చనిపోయాడని, అందుకు సంబంధించిన బలమైన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. రాజేష్‌ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకుని, తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లే ఆరోగ్యం క్షీణించి మరణించాడని అన్నారు. ఈ ఘటనకు ప్రధాన కారకులుగా చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగంలను పేర్కొన్నారు. కోదాడ రూరల్ సీఐని సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు, ప్రధాన బాధ్యుడైన ఎస్సై సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని విమర్శించారు. సురేష్ రెడ్డిని కాపాడుతున్నది ఉత్తమ్ దంపతులేనని ఆరోపించారు. గత ఎన్నికల్లో 70 శాతం మాదిగలు ఉత్తమ్ దంపతులకు ఓట్లు వేసి గెలుపుకు సహకరించారని, కానీ మాదిగ బిడ్డను పోలీసులు చంపితే చంపిన వారినే కాపాడడం ద్వారా మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ లాకప్ డెత్ అంశంపై వారు స్పందించకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఇది లాకప్ డెత్ కాదని పోలీసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని లేదా లాకప్ డెత్ అని అంగీకరిస్తే కారకులైన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటివరకు జరిగిన లాకప్ డెత్ కేసుల్లో పోలీసులకు శిక్షలు పడని పరిస్థితిని ప్రస్తావిస్తూ, రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికను గుర్తు చేశారు. ఈ కేసులో కూడా సాక్ష్యాలు మాయం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయినా ఎమ్మార్పీఎస్ ప్రతిరోజూ కొత్త సాక్ష్యాలను వెలికి తీస్తుందని తెలిపారు. కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న సూర్యాపేటలో "ఛలో సూర్యాపేట"కు పిలుపునిస్తూ, మాదిగలతో పాటు ఇతర సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాకేష్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పోల్నెడి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు విజయ్, గిరిజన హక్కుల సమితి నగేష్ రాథోడ్, జియాలుద్దీన్, గ్రామ అధ్యక్షుడు చింత్రియాల గోపి, గోవిందు నరేష్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్, రవి, చిలక ఏసు, సురేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పాలన ఆఫీసర్ పై దాడిని ఖండించిన గ్రామ పాలన ఉద్యోగులు



**భువనగిరి,జనవరి 30**

(ప్రజాజ్యోతి)28.01.2026 రోజున మహబూబాబాద్ జిల్లా గూడూరు,మండలం గ్రామ పాలన ఆఫీసర్ షేక్ అబ్బాస్ పై ప్రభుత్వ,భూమిని కబ్జా చేసిన వారు విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ భూమిని కాపాడటకై తహసీల్దార్ ఆదేశానుసారం ఫీల్డ్ మీదికి వెల్లిన,గ్రామ పాలన అధికారి మరియు సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,ఇలాంటి ఘటనలు,పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రభుత్వం వెంటనే గ్రామ పాలన ఆఫీసర్ పై చేయి చేసుకున్న వ్యక్తిని అరెస్టు చేయాలని కోరుతూ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసి యేషన్ రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు భువనగిరి గ్రామ పరిపాలన అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేందర్ రావు తో పాటు మల్లారం అర్జున్ విజయ్ ప్రధాన కార్యదర్శులు గుర్రాల బాలకృష్ణ ఖండించారు.

# బావులు ఉపరితల జల వనరులు

**నూతనకల్.జనవరి 30 (ప్రజాజ్యోతి):**

నీటి వనరులపై కచ్చితమైన సమాచారం సేకరించి భవిష్యత్తులో నీటిపారుదల ప్రణాళికలు అభివృద్ధి విధాన నిర్ణయాలకు రైతులు ప్రజలు సహకరించాలని ఉప సంచారకులు ఆర్థిక గణాంక శాఖ నందిని ఎల్ కిషన్ లు అన్నారు.. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీటి వనరుల గణాంక కార్యక్రమాలను వారు పరిశీలించి అనంతరం మాట్లాడుతూ బోరు బావులు ఉపరితల జల వనరులు చెరువులు కుంటలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకములు పూర్తిస్థాయిలో అధికారులు నమోదు చేయాలని వారికి సూచించారు మండలంలో వనరులు చెరువులు కుంటలు కాలువలు ట్యాంకులు వాటి సంఖ్య విస్తీర్ణం వినియోగం ప్రస్తుత



స్థితి వంటి వివరాలను అధికారుల నుంచి అడిగి వివరాలు సేకరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు వి రామారావు తిరుమలేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జనవరి 30 (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూ సి గోదామును మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై పరిశీలించారు.జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఒకే చోట చేపట్టే విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండాలని ,ప్రతి మున్సిపాలిటీకి ఒక కౌంటింగ్ హాల్ తో పాటు, స్ట్రాంగ్ రూమ్, సీలింగ్ రూమ్ తదితర సౌకర్యాలు ఉండాలని, ఆ విధంగా అధికారులు ఓట్ల లెక్కింపు కేంద్రాలను చూడాలని చెప్పారు.ఆర్జాల బావి ఎస్ డబ్ల్యు సి గోదాం తో పాటు ,ఇంకా ఏవైనా అనువైన భవనాలలో ఓట్ల లెక్కింపుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపుకు అనువైన విధంగా హాల్స్, పోటీ చేసిన అభ్యర్థులు,ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరికీ సౌకర్యంగా ఉండేలా రవాణా సదుపాయం అన్నింటిని దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,ఎస్ బ్ల్యుసి రీజనల్ మేనేజర్ వీరమల్లు, మేనేజర్ మురళి ,మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

## ముగ్గురికి బెయిల్ మంజూరు..మరో ఇద్దరికి రద్దు

**అమరావతి,**

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు బెయిల్ ఇవ్వడంతో పాటు పలు షరతులను హైకోర్టు విధించింది.

# శ్రీవారితో ఆటలాడడం మానుకోండి

## లేకుంటే భూస్థాపితం కాక తప్పదు

## వైసిపికి మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక

**అమరావతి,**

తిరుమల వేంకన్న స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తెలిపారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడడమే గాకుండా దానిని బుకాయించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన వైసిపి నేతలను హెచ్చరించారు. ఇప్పుపికే భక్తులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ స్థానాలు 151 నుంచి 11కు పడిపోయిన వైసీపీకి ఇదొక ఉదాహరణ అని ఆ పార్టీ నేతలకు ఆయన గుర్తుచేశారు. ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిదంటూ హితవు పలికారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..చేసిన మహా పాపాన్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలంతా చూస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం పదే పదే తిరుమల శ్రీవారినే టా÷-గ్గ్÷ట్ చేయటానికి కారణాలేమిటంటూ వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. గతంలో వైఎస్ఆర్ సైతం ఏడుకొండలను ఐదు కొండలంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని గుర్తు చేశారు. తిరుమల కల్తీ లడ్డూపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్) ఇచ్చినట్టుగా వైసీపీ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. తిరుమల శ్రీవారిపై వైఎస్ జగన్ అండ్ కో ఎందుకింత కక్షగట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై దర్యాప్తు చేసిన సిట్ పూర్తి స్థాయి నివేదిక వస్తే.. వైసీపీ నేతలకు గుండెపోటులు వస్తాయని సుభాశ్ జోస్యం చెప్పారు. వైఎస్ జగన్‌కు డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటంతో పాటు గుడికి వెళ్లకుండానే సెట్టింగులు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నాం౼ంటూ వాసంశెట్టి మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మను షులు.. తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి అడ్డంగా దొరికారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధారణ అయినా సంబరాలు చేసుకోవటానికి సిగ్గుందా? అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారాయన. దేశభక్తి లేదని ఎలాగూ తెలిసిందేనని.. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ఎందుకంత కోపమో చెప్పాలంటూ మాజీ సీఎంను మంత్రి ప్రశ్నించారు.

# స్వాట్ కమాండో హత్య కేసులో దర్యాప్తు

## రికార్డు చేసుకో.. మీ అక్కను చంపేస్తున్నా

## బావమరదికి ఫోన్ చేసి మరీ భార్యను చంపిన దుర్మార్గుడు

న్యూఢిల్లీ దేశ రాజధాని నగర పోలీసు విభాగంలో స్వాట్ కమాండోగా పనిచేస్తున్న కాజల్ చౌధరి(27)ని ఆమె భర్త అంకుర్ డంబెల్‌తో కొట్టి చంపిన కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. మృతురాలి సోదరుడు నిఖిల్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. హత్యకు సంబంధించిన పలు కీలక విషయాలు వెల్లడించాడు. 'హత్యకు ముందు నా సోదరి కాల్ చేసి, తన భర్త వేధిస్తున్నట్లు చెప్పింది. అదే సమయంలో అక్కడే ఉన్న అంకుర్ ఆమె నుంచి ఫోన్ లాక్కొని రికార్డు చేసి పెట్టుకో.. పోలీసులకు ఆధారంగా పనికొస్తాయి. మీ అక్కను చంపుతున్నా అని బెదిరించాడు. ఆ సమయంలో అతడిని ఎంత సముదాయించడానికి ప్రయత్నించినప్పటికీ నా మాటలు వినలేదు. కొంతసేపటి తర్వాత అంకుర్ కాల్ చేసి, కాజల్ చనిపోయిందని.. గాజియాబాద్ ఆస్పత్రికి వచ్చి చూసుకొమ్మని చెప్పాడు.